ప్రతి అర్జీదారునికీ ఈకెవైసి చేయించాలి

సంతృప్తికరంగా పరిష్కరించిన వినతులపై నివేదికలివ్వాలి

కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశాలు

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో వివిధ వర్గాల ప్రజల నుంచి జగనన్నకు చెబుదాంలో వచ్చిన వినతులను అర్జీదారులకు సంతృప్తి కలిగించే రీతిలో ఏవిధంగా పరిష్కరిస్తున్నారనే అంశంపై అన్ని ప్రభుత్వ శాఖలు నివేదికలు అందజేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ శాఖ తమకు అందిన అర్జీల్లో సంతృప్తికరంగా పరిష్కరించిన వినతుల సమాచారంతో ఈ నివేదికలు వారంతంలోగా ఇవ్వాలని చెప్పారు. దీనితోపాటు ఆయా మండలాల్లో సంతృప్తికర వినతుల పరిష్కారంపై మండలాల ప్రత్యేక అధికారులు కూడా తమ మండలాలపై నివేదికలు అందించాలన్నారు. వినతుల పరిష్కారం సందర్భంగా అర్జీదారునితో ఇ-కెవైసి చేయించాలని స్పష్టంచేశారు. జగనన్నకు చెబుదాం వినతుల పరిష్కారంపై కలెక్టర్ సోమవారం జిల్లా అధికారులతో సమీక్షించారు. జగనన్నకు చెబుదాంలో భాగంగా సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.డి.అనిత, డిప్యూటీ కలెక్టర్లు సూర్యనారాయణ, పద్మలత, సుదర్శన దొర తదితరులు వినతులు స్వీకరించి వాటి పరిష్కారం నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు వాటిని పంపించారు. అన్ని ప్రభుత్వ శాఖలకు 238 వినతులు అందాయి. రెవిన్యూ అంశాలపై 169, గ్రామ, వార్డు సచివాలయాల విభాగానికి 20, డి.ఆర్.డి.ఏ.కు 14, గృహనిర్మాణానికి 12, మునిసిపల్ శాఖకు 12, వైద్య ఆరోగ్యశాఖకు 05, పంచాయతీరాజ్ శాఖకు 04, విద్యుత్ అంశాలపై 02 వినతులు అందాయి.

కుర్చీ రాజకీయాలు తప్ప కాంట్రాక్ట్ కార్మికుల ఆక్రందనలు పట్టించుకోరా ?

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రాష్ట్రంలో అధికారం కోసం కుర్చీ రాజకీయాలు తప్ప ప్రభుత్వ ఆసుపత్రిల్లో పనిచేస్తున్న శానిటేషన్, పెస్ట్ కంట్రోల్, సెక్యూరిటీ, సూపర్వైజర్ మొదలైన కాంట్రాక్ట్ వర్కర్ల ఆకలి ఆక్రందనలు పట్టించుకోరా ముఖ్య మంత్రి గారూ అని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో భారీ ధర్నా చేసి నిరసన తెలిపి జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుగత అశోక్ మాట్లాడుతూ హాస్పిటల్స్ లో ఉన్న పేషేంట్లకి ఇబ్బంది కలగకుండా, ప్రాణాలు లెక్కచేయకుండా ఆసుపత్రులను శుభ్రం చేస్తున్న శానిటేషన్, పెస్ట్ కంట్రోల్ వర్కర్లు, దగ్గరుండి ప్రతి పనిని పరిశీలిస్తున్న సూపర్వైజర్లు, ఆసుపత్రి కంటికి రెప్పలా కాపాడుతున్న సెక్యూరిటీ గార్డులకి టి.వి.టి గ్రూప్, స్కాట్ లేండ్ గ్రూప్ కాంట్రాక్టర్ల ఎవరి దన్నో చూసుకుని 3 నెలలగా జీతాలు చెల్లించకుండా పస్తులు పెట్టీ వెట్టి చెక్కిరి చేయించుకుంటారా అని మండిపడ్డారు. ప్రభుత్వం వర్కర్ల జీవితాలను దళారీ వ్యవస్థ చేతుల్లో పెట్టేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీతాలు ఇవ్వనప్పుడల్లా రోడ్డెక్కి ధర్నాలు చేస్తేనే జీతాలు వేస్తారు లేకుంటే వారిని పండు గల్లో కూడా పస్తులు ఉంచుతారా అని ప్రశ్నించారు. జిల్లా ప్రభుత్వ సర్వజన, పి.హెచ్.సి, సి.హెచ్.సి, ఏరియా ఆసుపత్రుల్లో పనిచేశ్తున్న కాంట్రాక్ట్ పారిశుధ్య, పెస్ట్ కంట్రోల్ వర్కర్లకు, సూపర్వైజర్లుకి ప్రభుత్వం జారీ చేసిన 549 జీవో ప్రకారం కాంట్రాక్ట్ వర్కర్స్ కి 16వేలు, సెక్యూరిటీ గార్డులకి జి.ఓ నెం. 43 ప్రకారం జోన్ 1 వారికి 11,912 /-, జోన్ 2 వారికి 11162 /-, జోన్ 3 10,912 /- జీతాలు ప్రకటించిన ప్రభుత్వం వర్కర్స్ జీతభత్యాల విషయం తెలంగాణ రాష్ట్రంలో నల్లగొండ జిల్లాకు చెందిన టివిటి గ్రూప్ అనే కాంట్రాక్టరుకి, భీమవరంలో ఉన్న స్కాట్ ల్యాండ్ గ్రూప్ కాంట్రాక్టరుకి అప్పగించడం అంటే దళారీ వ్యవస్థను ఎంతలా పోషిస్తున్నారో తేటతెల్లమవుతుందని అన్నారు. ఇలా దళారీ చేతుల్లో పెట్టడం వల్ల పెరిగిన వేతనాలు ఇవ్వకుండా, ప్రతి నెలా సక్రమంగా జీతాలు చెల్లించకుండా వర్కర్స్ బ్రతుకులతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. తక్షణమే అధికారులు స్పందించి పెండింగ్ జీతాలు చెల్లించి, ప్రభుత్వం ఇచ్చిన జీవో ల ప్రకారం కాంట్రాక్టర్లు చేత జీతాలు ఇప్పించి వర్కర్స్ సమస్యలు సామరస్యంగా పరిష్కారం చేయలేని పక్షంలో రానున్న రోజుల్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉద్యమం తీవ్రతరంగా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు ఎస్. రంగరాజు, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి బాలి గౌరినాయుడు, నెల్లిమర్ల సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి తాలాడ సన్నిబాబు, ఎఐటియుసి నాయకులు ఎ. రాములు, ఎ.ఐ.వై.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూర వాసు, పి.ఆర్.ఓ కాళ్ళ పాపారావు, మరియు మహారాజా, ఘోషా, నెల్లిమర్ల, గజపతినగరం, రాజాం, బొబ్బిలి, పార్వతీపురం, సాలూరు ఆసుపత్రిల్లో పనిచేస్తున్న పారిశుధ్య, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ వర్కర్స్, సురవైజర్లు పాల్గొన్నారు.

విద్యార్థుల చెంతకు పుస్తకాలు పంపిణీ : ఆశయ సంస్థ

విశాలాంధ్ర-చీపురుపల్లి : పట్టణంలో ప్రభుత్వ బాలికల వసతిగృహ విద్యార్థులు ఆశయ యూత్ అసోషియేషన్, ఆశయ రూరల్ లైబ్రరీ, ఆశయ మొబైల్ లైబ్రరీ వారి ఆధ్వర్యంలో పుస్తక పఠనం పెంపొందించడానికి పాఠకుల చెంతకే పుస్తకాలు పంపిణీ చేశారు. కళాశాల చదువుతున్న విద్యార్థి ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ కు ఫోన్ చేసి పుస్తకాలు కావాలని అడగడంతో అయన అ విద్యార్థి హాస్టల్ కు వెళ్లి మరీ పుస్తకాలు అందజేశారు. దీనిపై ఆశయ సంస్థ అధ్యక్షులు రెడ్డి రమణ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఫోన్లు ప్రభావం నేటి విద్యార్థులలో, యువత పై చాలా ఎక్కువ ప్రభావం చూపిస్తుందని, ఎక్కువసేపు సెల్ ఫోన్లు చూడటం మూలానా బాల్యంలోనే చాలా మందికి కంటిచూపు సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. మన మొబైల్ లైబ్రరీ ద్వారా గ్రామాల్లో పర్యటన చేస్తున్నామని, ఎవరైనా ఫోన్ చేస్తే పాఠకుల ఇంటి వద్దకు వచ్చి 30 రోజులు వరకు పుస్తకాలు ఇచ్చి చదివించడం జరుగుతుందని, పుస్తకాలు చదవడం ఇష్టం వున్న వారు మాకు ఫోన్ 9440937200 చేస్తే తాము మీ ఇంటి వద్దకు వచ్చి మీకు పుస్తకాలు అందిస్తామని ప్రతి రోజు సాయంత్రం 6.30 నుండి 8.గంటల. వరకు ఆదివారం ఎప్పుడు అయినా ఫోన్ చేయగలరని కొరారు. కార్యక్రమంలో వసతిగృహం వార్డెన్ యశోద విద్యార్థులు పాల్గొన్నారు.

ఎక్స్‌ప్రెస్ రైల్లో జనరల్ బోగీలు పెంచాలి

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బూర వాసు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఎక్స్‌ప్రెస్ రైల్లో జనరల్ భోగీల సంఖ్య పెంచాలనీ ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం రైల్వేస్టేషన్ కార్యాలయంలో స్టేషన్ మేనేజర్ మురళీకృష్ణ కు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా బి వాసు మాట్లాడుతూ ఎక్స్‌ప్రెస్ రైల్లో జనరల్ బోగీలను పెంచాలని, పాసింజర్ రైలు అన్నిటిని మరలా ప్రారంభించాలన్నారు. వందే భారత్ రైల్ టికెట్లు ధర తగ్గించాలని రైల్వే శాఖ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. రైల్వే శాఖలో ఖాళీ ఉద్యోగాలను భర్తీచేయాలని రైల్వేకోచ్ బాత్రూంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వా లన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు జి.నిఖిల్, నవీన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అలమండ హుదూద్ కాలనీలో సమస్యలు పరిష్కరించండి : సీపీఐ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జామి మండలం అలమండ గ్రామంలో ఉన్న హుదూద్ కాలనీ ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఐ ఎస్ కోట నియోజకవర్గ కార్యదర్శి డేగల అప్పల రాజు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి కి వినతిపత్రం ఇచ్చారు ఈ సందర్భంగా సిపిఐ ఎస్.కోట నియోజకవర్గ కార్యదర్శి డేగల అప్పలరాజు మాట్లాడుతూ హుదూద్ కాలనీ లో మిగిలిన లబ్ధిదారుల వారసులకు ఇళ్లను కేటాయించాలన్నారు. ఇళ్లమరమ్మతులు చేయించాలని లేదా డబ్బులివ్వాలన్నారు. మౌలిక సదుపాయాలు మంచినీరు, వీధిలైట్లు, కాలువలు ,రోడ్లు తదితర వెంటనే నిర్మాణం చేపట్టాల న్నారు. పెండింగ్ లో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం పూర్తి చేసి అన్ని బ్లాక్ లకు మంచినీరు సరఫరా అయ్యేలా చూడాలన్నారు. మహిళలకు మరుగుదొడ్లు నిర్మించే విధంగా చర్యలు చేపట్టాల న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎస్.కోట నియోజకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సమస్యలపై చర్చల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: అంగన్వాడి సమస్యలపై గుంటూ రు మహిళా ప్రాంగణంలో జరిగే ఏఐటియుసి, సిఐటియు, ఐఎఫ్టియు సంఘాల రాష్ట్ర నాయకులతో పాటు విజయనగరం జిల్లా అంగ న్వాడి వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి (ఏఐటీయూసీ) మద్ది మాణిక్యం సోమవారం పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాణిక్యం మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు, డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సమావేశాలు, సభల్లో పాల్గొనకుండా పోలీసుల తో ప్రభుత్వం అణచివేతకు గురి చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ముఖ్యమంత్రి పర్యటన ల నేపథ్యంలో కూడా పోలీసులతో నేతలను హౌస్ అరెస్టు చేసే తీరును ఖండించారు. రాష్ట్ర నాయ కులు ఈ విషయంలో ప్రభుత్వంతో మాట్లాడి ఒక పరిష్కారం కనుగొనాలని కోరారు. ఇక అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల సమస్యలను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని మాణిక్యం సూచించారు.

శీతారాంపురం గ్రామాన్ని వేధిస్తున్న తాగునీటి సమస్య, అపారిశుధ్యం

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో కవిరాయనీ వలస పంచాయితీలో శీతారాంపురం గ్రామంలో ఎటువైపు చూసిన పారిశుధ్ద లోపం. విషదోమలు పగలు రాత్రి అనకుండా ప్రజలకు నరకం చూపిస్తున్నాయని ఆ గ్రామానికి చెందిన స్కూల్ ఛైర్మన్ కృష్ణ అప్పలనాయుడు సోమవారం విశాలాంధ్ర దృష్టికి తెచ్చారు. మా గ్రామంలో ఎలిమెంటరీ స్కూల్లో 25 మంది విద్యార్థులు చదువుతున్నారనీ స్కూల్లో ఉన్న మంచినీటి మోటర్ పాడైపోయి సుమారు 3 నెలలు అవుతుందని, చిన్నారులకు మంచినీటి కొరత ఏర్పడిందని, సర్పంచ్ కు, సెక్రేటర్ కు స్కూల్ ఛైర్మన్ గా ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకునే దాఖలాలే లేవనీ, ఏం చేయాలో తెలియడం లేదని స్కూల్లో విద్యార్థులు మంచి నీటికి చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, అలాగే స్కూల్‌లో పనిచేసిన హెల్పర్ ఎంత బయటనుంచి మోసి డ్రమ్ముల్లోకి పోసిన విద్యార్థులకు నీరు చాలడం లేదనీ, అలాగే గ్రామంలో బోర్లు మూడు ఉన్నాయని వీటిలో ఏ ఒక్కటీ పనిచెయ్యక తుప్పలు డొంకలు వీటిచుట్టూ మెలిసి ఈ తాగునీటి బోర్లను కప్పేసిన పట్టించుకునే నాదుడే కరువయ్యారని అన్నారు. అలాగే రామాలయ కోవెల్ల పాడైపోయిన బోరును బాగుచేసె దిక్కులేదనీ, గుడి లోకి వెళ్ళిన భక్తులకు కాళ్లు కడిగేందుకు నీరు ఇంటి దగ్గర నుండి తెచ్చుకునే పరిస్థితి వచ్చిందని, ఇలా మా గ్రామం మొత్తం మంచీనీటి సమస్య, పరిసరాల పరిశుభ్రత కరువయ్యింది అని, దీని వల్ల విష జ్వరాల బారినపడీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనీ, ఇప్పటికైనా అధికారులు దృష్టి పెట్టి మాగ్రామంలో నెలకొన్న సమస్యలను పరిస్కరించాలనీ అప్పలనాయుడు, కృష్ణ కోరారు.

సారా నివారణ పై ఆపరేషన్ పరివర్తన కు విశేష స్పందన

విశాలాంధ్ర-బొబ్బిలి: స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఆర్. జైభీమ్ ఆధ్వర్యంలో నాటుసారా నివారణ ఆపరేషన్ పరివర్తన అవగాహనా కార్యక్రమంకు విశేష స్పందన లభించింది. ప్రచారం రథం ద్వారా నాటుసారా అమ్మకాలు చేస్తే జీవితాలు జైలు పాలతో పాటు ఆరోగ్యాల పైన తీవ్ర ప్రభావం చూపుతోందని కరపత్రాలు ద్వారా గిరిజనులకు అవగాహన కలిగించారు. నాటుసారా తయారు చేసినా అమ్మినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ , ప్రజలకు నాటుసారా తాగటం వలన కలిగే కష్ట, నష్టాలను వివరించారు. నాటుసారా వలన కుటుంబ బాంధవ్యాలు చిన్నాభిన్నం అవుతాయని, ఆర్థిక వెనకబాటుకు గురౌతారన్నారు. ప్రజలందరూ నాటుసారా వ్యాపారం మానుకొని మత్తు నుంచి తేరుకోవాలని తమ కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా సంతోషంగా జీవించాలని ముఖ్యంగా యువత ఉన్నత విద్యపైన ప్రత్యేక దృష్టి సారించి ఉద్యోగ సాధనకు కృషి చేయాలని తద్వారా కుటుంబానికి మంచి పేరు వస్తుందన్నారు. మహిళలు నాటుసారా నిర్మూలనలో పాలుపంచుకోవాలని కోరారు. నాటుసారా పై విస్తృత అవగాహన కలిగించేందుకు జన సమూహాల వద్దకు వాహనాన్ని తీసుకు వెళ్లి వారికి వివరించేందుకు వీలుగా తమ వాహనాన్ని సంచార ప్రచార రథంమార్చి ప్రతీ గ్రామంలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తామని జైభీమ్ తెలిపారు. కార్యక్రమం లోఎస్.ఐ. చిన్నంనాయుడు సిబ్బంది జయరాం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇక్కడి పీహెచ్‌సీలో రోగులను పట్టించుకోరా?

-పట్టని అధికారులు -అసంతృప్తి వ్యక్తం చేస్తున్న రోగులు

విశాలాంధ్ర-మెరకముడిదాం: స్థానిక మెరకముడిదాం పిహెచ్‌సి లో పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బందిపై రోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మెరకముడిదాం పి హెచ్‌సి పరిధిలో సుమారు ఏడు సచివాలయాలు వున్నాయి. అందులో భాగంగా ప్రతీరోజు అధికసంఖ్యలో రోగులు హాజరుకానున్నారు. అయినప్పటికీ సోమవారం రోగులు అధికసంఖ్యలో హాజరు అయినా పట్టించుకునే నాదుడు కరువయ్యాడు. ఇక్కడ సిబ్బంది పరిస్థితి అందుకు భిన్నంగా వుంది. ఇక్కడ ఇద్దరు వైద్యాధికారులు పనిచేయగా అజిత్ బాబు, ఆసుపత్రి పనిపైన విధులపై విజయనగరం వెళ్ళటం జరిగింది. ఉన్న ఒక్క డాక్టర్ పూజా రోగులను పట్టించుకోకుండా ఉండటంతో రోగులుపడిన బాధలు వర్ణానీతం. దీంతో రోగులు మూడు గంటలు వరకు పడిన పాట్లు అన్నీ ఇన్నీ కావు. ఇలా ఒక్క రోజు కాదు రోజూ ఇదే పరిస్థితి నెలకొనటంతో ముఖ్యంగా దూరంనుండే వచ్చిన రోగులు పలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు రోగులు కోరుతున్నారు. ఈ విషయమై వైద్యాధికారి డాక్టర్ పూజను వివరణ కోరగా విలేకర్లతో మాట్లాడాల్సిన పని తనకు లేదని తెలిపారు. ఈ విషయమై అజిత్ బాబు ను వివరణ కోరగా ఈ రోజు జిల్లా కేంద్రంకు వెళ్ళటం జరిగిందని, ఈ విషయం తనదృష్టికి రాలేదని, భవిష్యత్ లో ఇటువంటి విషయాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చారు.

సివిల్ సప్లై కార్పొరేషన్ లో హమాలీల సమస్యలు పరిష్కరించాలి

యూనియన్ అధ్యక్షులు నరసింహులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సివిల్ సప్లై కార్పొరేషన్ లో పనిచేస్తున్న హమాలీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ హమాలీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు ముల్లు నరసింహులు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పురం అప్పారావు మాట్లాడుతూ రాష్ట్రమంతా డీలర్ల తరఫున హమాలీలకు చెల్లించే దిగుమతి కూలి జూన్ నెల వరకు తమ తమ ఖాతాల్లో జమ అయ్యేదని గాని జూలై నుండి నేటి వరకు హమాలీలకు ఇవ్వాల్సిన 12 .50 పైసలు దిగుమతి కూలీ స్టేజ్ టు కాంట్రాక్ట్ అకౌంట్లో వేస్తామని జిల్లా అధికారులు చెబుతున్నారు అన్నారు. స్టేజ్ టు కాంట్రాక్టర్ అకౌంట్లో హమాలీల డబ్బులు వేస్తే టర్నోవర్ టాక్స్ ,జీఎస్టీలు కూలీలపై భారం పడతాయి అన్నారు. సదరు టాక్స్ లను సడలింపు చేసి అమౌంట్ ఇస్తామని కాంట్రాక్టర్ చెబుతుండడం వల్ల హమాలీలకు దిగుమతి చార్జీలు లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు అన్నారు కావున వెంటనే అధికారులు స్పందించి గత ఏడు నెలలుగా రావలసిన దిగుమతి చార్జీలను తక్షణమే ఇప్పించాలన్నారు. లేకుంటే దసరా పండుగ నేపథ్యంలో కూలీలు పని నిలుపుదల చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

ట్రైఫాడ్ ద్వారా మార్కెటింగ్ సౌకర్యం

జీసీసీ ఎం.డి. సురేష్‌కుమార్

విశాలాంధ్ర-సీతంపేట: గిరిజన ఉత్పత్తులకు ట్రైఫాడ్ ద్వారా మార్కెటింగ్ సౌకర్యం కల్పించబడుతుందని జీసీసీ ఎండీ సురేష్ కుమార్ అన్నారు. సోమవారం సీతంపేట ఐటిడిఎలో నిర్వహించిన గిరిజన కళాకృతుల ప్రదర్శన మేళా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతంపేటలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. సీతంపేటలో వీడీవీకేలు చాలా బాగా పనిచేస్తున్నాయన్నారు. గిరిజన ఉత్పత్తులు బాగున్నాయని అన్నారు. సీతంపేట ప్రాంతంలో తయారయ్యే గిరిజన ఉత్పత్తులకు రాష్ట్రంలో మంచి డిమాండ్ ఉందని అన్నారు. వీడీవీకేలకు జీసీసీ తరుపున పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. ఐటిడిఎ పీవో కల్పనకుమారి మాట్లాడుతూ వీడీవీకే సభ్యులు భవిష్యత్తులో వ్యాపారవేత్తలుగా తయారవ్వాలని కోరారు. మార్కెటింగ్ పై ప్రత్యేక దృష్టిపెడతామని, తయారుచేసే గిరిజన ఉత్పత్తులు నాణ్యతతో ఉండాలని చెప్పారు. ఐటిడిఎ నుంచి పూర్తి సహకారం అందేలా చర్యలు తీసుకొంటామని అన్నారు. ట్రైఫాడ్ రీజనల్ మేనేజర్ శ్రీనివాస్ శాంకే మాట్లాడుతూ సీతంపేట గిరిజన ఉత్పత్తుల తయారీ విధానం బాగుందని, ఉత్పత్తులకు ప్యాకేజింగ్ చాలా బాగుందని అన్నారు. ట్రైఫాడ్ నుంచి మార్కెటింగ్ సౌకర్యం కలిగేలా అన్ని రకాల చర్యలు తీసుకొంటామని అన్నారు. దేశంలో అన్ని నగరాల్లో ఇటువంటి మేళాలు నిర్వహిస్తున్నామని అన్నారు. మేళాలో వివిధ పాఠశాలల నుంచి ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ఏపీవో రోసిరెడ్డి, జీసీసీ డీఎం సంధ్యారాణి, వెలుగు ఏపీడీ రమణ, డిప్యూటీ డీఈవో లిల్లీరాణి, ఏఎంవో కోటిబాబు, సీఎంవో చిరంజీవులు, జీసీడీవో రాములమ్మ, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లేడు కషాయంతో పోషకాల సమృద్ధి

వ్యవసాయ అధికారి తిరుపతి రావు



విశాలాంధ్ర-పాచిపెంట: జిల్లేడు కషాయంలో ఉండే తెల్లని పాల వంటి చిక్కని లేటెక్స్ లో ఎన్నో రకాల పోషకాలు ఉంటాయని ఎలాంటి ఖర్చు లేకుండా అన్ని రకాల పోషకాలను సమృద్ధిగా పంటకు అందించడానికి జిల్లేడు కషాయం ఉపయోగపడుతుందని వ్యవసాయ అధికారి కే తిరుపతి రావు అన్నారు .పాంచాలి రైతు భరోసా కేంద్రం వద్ద సిఆర్పి తిరుపతిలో 500 లీటర్ల జిల్లేడు ద్రావణాన్ని తయారు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖరీఫైనవని ఒక ఎకరానికి సుమారుగా 3000 రూపాయల ఖర్చు అవుతుందని ఎలాంటి ఖర్చు లేకుండా అతి సులువుగా అద్భుతమైన పోషక ద్రావణంగా జిల్లేడు కషాయాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. 20 కేజీల జిల్లేడు ఆకులను నూరి 100 లీటర్ల నీటిలో 20 లీటర్ల గోమూత్రం కలిపి 48 గంటల పాటు మురగబెట్టి వడగట్టిన పథకం పిచికారీ చేసుకుంటే అన్ని పోషక లోపాలు సవరించబడతాయని అన్నారు.పత్తిలో పోషక లోపాల వలన గూడ మరియు పూత రాలిపోతుందని అలాగే వరి పంటలో చిరు పొట్ట దశలో అవసరమైన పోషక లోపల సవరణకు జిల్లేడు కషాయం ఎంతగానో ఉపయోగపడుతుందని దీని తయారీ కూడా అత్యంత సులువైనది మరియు ఒక్క రూపాయి కూడా ఖర్చు లేనిదని పంటలలో వాడుకోవచ్చు అని తయారైన రెండు మూడు రోజులలో కషాయాన్ని వినియోగించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వి ఏ ఏ శ్రీను డివిజనల్ యాంకర్ యశోదమ్మ సిఆర్పి బాలకృష్ణ ఐసిఆర్పీలు మరియు రైతులు పాల్గొన్నారు.

ఎన్నో ఏళ్ల కల ఫలించిన వేళ.....

కలెక్టర్ చొరవతో రెండు భూసమస్యలకు తక్షణ పరిష్కారం

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం : మక్కువ మండలం శంభర గ్రామానికి చెందిన తీళ్ళ అన్నపూర్ణమ్మ (భర్త లేటు శ్రీరాములు) ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోలేని భూ సమస్య తనకు చెందిన సర్వే నెంబరు 129 - 2ఎ లో 1.62 ఎకరాల భూమిలో 12 సెంట్ల జిరాయితీ భూమి బుర్ర రెవిన్యూ రికార్డులు 22ఎ లోకి పొరపాటుగా వెళ్ళింది. వాటిని సరిచేయాలని ఆమె పలుమార్లు అర్జీలు చేసుకున్నారు. అయినప్పటికీ ఆ సమస్య పరిష్కారం కాలేదు. దాంతో ఆమె జగనన్నకు చెబుదాంలో కలెక్టర్ కు తన సమస్యను తెలిపారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ భూ రికార్డులను పరిశీలించి, జిల్లా రిజిస్ట్రార్ తో మాట్లాడి ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారు.

మాజీ సైనికునికి ఉపశమనం : సీతానగరం మండలం పెదభోగిల గ్రామంలో మాజీ సైనికుడు మరడా అప్పారావుది మరో భూ సమస్య. తనకు చెందిన సర్వే నెంబరు 274-1లో గల 4.03 ఎకరాల విస్తీర్ణంలోని భూమిపై ఎన్నో ఏళ్లుగా 1బి సమస్య నడుస్తోంది. సరైన పరిష్కారం లేక ఎదురు చూపులు చూస్తున్న తరుణంలో సోమవారం జిల్లా కలెక్టర్ నిర్వహించిన స్పందన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అప్పారావుకు శాశ్వత పరిష్కారం లభించింది. అప్పారావు తనకు కేటాయించిన భూమిని క్రయ విక్రయాలు చేసుకునే విధంగా అవకాశం కల్పిస్తూ అభ్యంతరకర భూముల జాబితా నుండి తొలగించడం జరిగింది. అయితే సాంకేతిక సమస్య కారణంగా వెబ్ లాండ్ లో అసైన్డ్ భూమిగా, అనాదీన మెట్టగా వర్గీకరణలో కనిపించడం జరిగింది. సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతికి అందిన వెంటనే అక్కడికక్కడే దానిని పరిశీలించి తక్షణం సాంకేతిక సమస్యను పరిష్కరించి పూర్తి హక్కులు పొందే విధంగా చేయడం జరిగింది. కలెక్టర్ చొరవతో శాశ్వత పరిష్కారం లభించిందని అప్పారావు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

సైకో పాలనకు చరమ గీతం పాడాలి

చంద్రబాబు అక్రమ అరెస్టుపై వెంకటరాయుడుపేటలో టీడీపి నిరసన దీక్ష



విశాలాంధ్ర-పార్వతీపురం: బాబుగారికి తోడుగా ఒక నియంతపై పోరాటంకోసం మేము సైతం నిరసన రిలే దీక్షలు సోమవారంనాడు మండలంలోని వెంకటరాయుడుపేటలో మంత్రపూడి చిరంజీవులు ఆద్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, టీడీపీ నేతలు బార్నాల సీతారాం, గొట్టాపు వెంకటనాయుడు, పిఎస్ఎన్,బోను దేవి చంద్రమౌళి, భానుప్రసాద్ డాక్టర్, గౌరజాన చంద్రమౌళి, యాండ్రాపు చినరామినాయుడు, కోరాడ నారాయణ రావు, అక్కేని శివ,రెడ్డి శివ, వడ్డీ చంటి, పట్టణ అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్ ,సీతానగరం పార్టీ ప్రెసిడెంట్ కొల్లి తిరుపతిరావు,తదితర టీడీపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు, మహిళలు కూర్చొని నిరసన వ్యక్తంచేశారు. మచ్చలేని టీడీపి అధినేత చంద్రబాబునాయుడుకు బెయిల్ మంజూరు చేయాలని, తక్షణమే విడుదల చేయాలని, ఆయనపై పెట్టిన అక్రమ కేసులను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ నిరశన వ్యక్తంచేశారు.రిమాండ్ పొడిగింపుతో ప్రజల్లో ఆందోళన పెరుగుతుందని తెలిపారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు . రాజమండ్రి జైలులో చంద్రబాబుకు తగినభద్రత లేదన్నారు.సైకో జగన్ పాలనకు చరమగీతం పాడేందుకు టీడీపీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.టీడీపి జనసేన సమన్వయంతో రానున్న ఎన్నికలలో వైఎస్సార్సీపీ క్లీన్ స్వీప్ కావడం ఖాయమని తెలిపారు.

కళ్లకు గంతలు కట్టుకొని నిరసన

విశాలాంధ్ర-సాలూరు రూరల్: మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ ను వ్యతిరేకిస్తూ మామిడిపల్లి పంచాయతీ కేంద్రంలో సీనియర్ తెదేపా నాయకులు బూస.తవుదు ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ను ఏ తప్పూ చేయకుండా అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు.కేవలం రాజకీయ కక్షతోనే చంద్రబాబు ను వేధిస్తున్నారన్నారు.ఈ అప్రజాస్వామిక అరెస్ట్ ను చూడలేమంటూ కళ్లకు గంతలు, చేతికి బేడీలు కట్టుకొని నిరసన తెలుతున్నామన్నారు. చంద్రబాబు ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఎఫ్ఐఆర్ లో పేరు లేని వ్యక్తి ని కేసులో ఇరికించి ఇన్నాళ్లు జైలు లో ఉంచడం సరికాదన్నారు. ఎవరెన్ని కుతంత్రాలు,కుయుక్తులు పన్నిన చంద్రబాబు కడిగిన ముత్యంవలె కేసుల నుండి బయటపడతారన్నారు.ఈ కార్యక్రమం లో ఆయనతో పాటు మండల తెదేపా ఉపాధ్యక్షుడు తాడుతూరి.తిరుపతి రావు,గ్రామ పార్టీ అధ్యక్షుడు తాడుతూరి శ్రీను,సీనియర్ నాయకులు హరి.రామారావు, డొంక కరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మర్రిపాడు గ్రామానికి రహదారి సదుపాయం కల్పించండి

కలెక్టర్ కు ఆదివాసీ జేఏసీ సభ్యుల వినతి

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట మండలం మర్రిపాడు, నడిమిబంధ, ఎగువదొరబంద, దిగువదొరబంద, గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కు ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. వెంటనే కలెక్టర్ నిశాంత్ కుమార్ సీతంపేట ప్రాజెక్ట్ అధికారితో మాట్లాడి తక్షణమే రహదారికి నిధులు మంజూరు చేయాలని ఆదేశించినట్లు ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఎజెఎసి జాయింట్ సెక్రటరీలు దుక్క సీతారాం, ఆరిక చంద్రశేఖర్, ఇంటికుప్పల రామకృష్ణ, ఆ గ్రామస్తులు పూయక చలపతి రావు, బిడ్డిక గణేష్, కేదార్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య కు పరిష్కారం

విశాలాంధ్ర- కురుపాం: మండలంలోని జి. శివడ పంచాయతీకి మంజూరైన గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో డెప్పిగూడ గ్రామానికి త్రాగునీటి బోరు పనులను సర్పంచ్ బి.మిన్నరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీకి మంజూరైన 40 లక్షల రూపాయలు గడపగడపకు నిధులతో డెప్పిగూడా, కించాయిగూడ, డోకులుగూడ, ఇప్పమానుగూడా, చింతమానుగూడ, జి శివడ గ్రామానికి రూ.20 లక్షలు తాగునీటి పథకాలకు కేటాయించామని మరో 20 లక్షలు మిగతా గిరిజన గ్రామాలకు సిసి రోడ్లు, డ్రైన్లకు కేటాయించడం జరిగిందని పంచాయతీలో ప్రతి గ్రామానికి ఇంటింటికి త్రాగునీరు, మౌలిక సదుపాయాలు కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఏమైనా సమస్యలుంటే ప్రజలు నా దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో సచివాల సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

జాబ్‌మేళా కు 160 మంది హాజరు



విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానిక జ్యోతి ఐటిఐ లో సోమవారం నిర్వహించిన జాబ్ మేళా కు 160 మంది హాజరు అయ్యారని కరస్పాండెంట్ కొయిలాడ మురళి తెలిపారు. హైదరాబాదులోని తోషిబా కంపెనీలో పనిచే యుటకు ఎలక్ట్రిషన్, ఫిట్టర్ గ్రూపులకు సంభందించిన వారిని ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఎంపికైన వారికి పదిహేను వేలరూ పాయలు వేతనం చెల్లించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తోషిబా కంపెనీ ప్రతినిధిలు పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో వైద్యం ... జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం

విశాలాంధ్ర-కురుపాం : అందరికీ అందుబాటులో వైద్యం అందించాలనే లక్ష్యంతోనే జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజల వద్దకే వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా పంచాయతీ అధికారి బి. సత్యనారాయణ అన్నారు. మండలంలో వలసబల్లేరు సచివాలయంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరం సందర్శించారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ ప్రథమ చికిత్స నుంచి శస్త్ర చికిత్స వరకు నాణ్యమైన వైద్యం అందించటం జరుగుతుందని ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వైద్య అధికారులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ను సద్వినియోగం చేసుకోండి : ఎంపీడీఓ రత్నం

విశాలాంధ్ర-మెరకముడిదాం : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశిపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ను పేదలు ఉపయోగించు కోవాలని ఎంపిడిఓ బి రత్నం అన్నారు. సోమవారం గొల్లలవలసలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ రత్నం మాట్లాడుతూ పేదలుకు జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతో ఉపయోగ పడుతుందని ఆమె అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం వలన నేరుగా ఇంటిముంగిటకే ప్రభుత్వం సేవలు అందించటం జరుగుతుందన్నారు.రోగులకు సుమారు 200 మంది వరకు వైద్య సేవలు అందించటంతో పాటు రోగులకు పరీక్షలు చేస్తూ ఉచితంగా మందులు పంపిణీ చేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంను పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి విజయ్ భాస్కర్, వైద్యాధికారులు అజిత్ బాబు, అజయ్ కుమార్, సచివాలయం సిబ్బంది, సర్పంచ్ లు, ఎంపిటిసి లు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షలో డా.బొత్స సందీప్, వంశీకృష్ణ

విశాలాంధ్ర-చీపురుపల్లి : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయ కులు డా.బొత్స సందీప్ విజయనగరం జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ తదితరులు పాల్గొని మాట్లాడారు. సోమవారం చీపురుపల్లి నియోజకవర్గం చీపురుపల్లి మండలం మెట్టపల్లి గ్రామం లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.బొత్స సందీప్ విజయనగరం జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ కార్లం సొసైటీ అధ్యక్షులు స్థానిక వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చందక (గురు నాయుడు), శ్రీను, జిల్లా టెలికాం బోర్డ్ సభ్యులు ఇప్పిలి తిరుమల, చీపురుపల్లి సర్పంచ్ ప్రతినిధి మంగళగిరి శ్రీనువాసరావు, ఎంపీటీసీ మీసాల ఈశ్వరరావు, పార్టీ నాయకులు మీసాల పైడితల్లి, ప్రజాప్రతినిధులు నాయకులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ సభ్యత్వ నమోదు విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం మండల విద్యావనరుల కేంద్రం వద్ద జరిగిన యూటీఎఫ్ కోర్ కమిటీ సమావేశంలో ఉపాధ్యాయులు హక్కుల కోసం విద్యా రంగ పరిరక్షణకు నిరంతరం పోరాడు తున్న యూటీఎఫ్ సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది..తెర్లాం మండలం లో పనిచేస్తున్న ప్రతి ఉపాధ్యాయుడు ని యూటీఎఫ్ సంఘంలో సభ్యులుగా చేర్చాలని కోర్ కమిటీ సమావేశంలో నిర్ణయించారు. యూటీఎఫ్ యొక్క సభ్యత్వం నమోదుచేసుకొని సంఘానికి సహకరించాల్సిందిగా తెర్లాం మండల ఉపాధ్యాయులు అందరిని కోరడం జరిగింది. కార్యక్రమంలో అధ్యక్షుడు జీ. మునుస్వామి, ప్రధాన కార్యదర్శి, జీ.శంకరరావు, కోశాధికారి జి. పీ.రాంబాబు మరియు అధ్యక్షుడు సీహెచ్ . రమణ కార్యదర్శులు కే. సూర్యనారాయణ బీ. సురేష్ కే. రాము పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ, ఖోఖో పోటీలకు ఆదర్శపాఠశాల విద్యార్థుల ఎంపిక

ప్రిన్సిపాల్, పీఈటి టీచర్ల హర్షం

విశాలాంధ్ర వేపాడ: విజయనగరం పట్టణంలోని రాజీవ్ స్టేడియంలో స్కూలు గేమ్స్ ఫెడరేషన్ అండర్ -19 విభాగంలో జరిగిన కబ్బడి పోటిల్లో మండల కేంద్రం వేపాడ శివారు బక్కునాయుడుపేటలో గల ఆదర్శపాఠశాలకు చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న నౌడు లౌకిక, బాలుర నుంచి ఇంటర్ రెండువ సంవత్సరంచదువుతున్న మద్దిల రంజిత్ ప్రతిభా పాటవాలను ప్రదర్శించి రాష్ట్ర స్థాయి కబ్బడి పోటీలకు ఎంపికయ్యారు . అలాగే ఖో ఖో గేమ్ లో గండి జోష్ణవి ఎంపికయ్యింది. అలాగే 22 తారీకు నఏలూరు జరుగుతున్న అండర్ -19 విభాగంలో కబ్బడి గేమ్ లో ను నంద్యాల లో జరుగుతున్న ఖో ఖో గేమ్ లో ఆడుతరని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రమణ తెలిపారు. క్రీడల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటున్న లౌకిక, రంజిత్, జోష్ణవిను ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసారు.

17న బైకు వేలంపాట. వల్లంపూడి ఎస్ఐ రాజేష్

విశాలాంధ్ర-వేపాడ: ఈనెల 17వ తారీఖున శృంగవరపు కోట పోలీస్ స్టేషన్ ఆవరణలో బైకు వేలంపాట వేయబడినని వల్లంపూడి ఎస్సై కే. రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. హీరో కంపెనీ గ్లామర్ మోటార్ బైక్ AP31BJ 6389 నంబర్ గల బైకు వేలం వేయబడినని దీని వేలంపాట విలువ రూ.10 వేలు నుండి వేలం వేయబడినని ఆసక్తిగల అభ్యర్థులు బైక్ వేలం పాటలో పాల్గొని బైక్ ను వేలంపాటలో పొందాలని అలాగే బైకు పొందిన వారికి బైక్ తాలూకా అన్ని కాగితాలు అందించడం జరుగుతుందన్నారు.

భోగాపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-భోగాపురం: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు ప్రజలందరికి మెరుగైన వైద్యం అందిస్తున్నామని ఎంపిడిఓ అప్పలనాయుడు అన్నారు. భోగాపురం ఉన్నత పాఠశాలలో ఎంపిడిఓ అప్పలనాయుడు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో చిన్నపిల్లలకు, గర్భిణీ స్త్రీ సమస్యలు, జనరల్ మెడిసిన్, కంటి వైద్యం అందించారు. అలాగే అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహించారు. సోమవారం నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు 300 మంది సద్వినియోగం చేసుకున్నారు. వీరందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేసారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మండల అధికారులు, వైద్య అధికారులు పాల్గొన్నారు.

జనసేన కార్యవర్గ విస్తృత సమావేశం

విశాలాంధ్ర-భోగాపురం: నెల్లిమర్ల నియోజకవర్గం జనసేన కార్యవర్గ సభ్యులతో జనసేన నాయకురాలు లోకం మాధవి సోమవారం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సభ్యులు ప్రజలు దగ్గరకి వెళ్ళినప్పుడు వివరించాల్సిన విషయాలప అవగాహన కల్పించారు. మద్యపాన నిషేధం,జాబ్ కేలండర్, యువతకు ఉపాధి అవకాశాలు, కరెంట్ బిల్లుల పెంపు, ఇసుక దోపిడీల గురించి చర్చించి అవగాహన కల్పించారు. అలాగే నెలిమర్ల నియోజక వర్గంలో ఉన్న సమస్యలు విమానాశ్ర భూసేకరణలో జరిగిన అవకతవలు, విమా నాశ్రయ నిర్మాణంలో జాప్యం, తారక రాంతీర్థ సాగర్ ప్రాజెక్టు నిర్వాసితుల పరిహారం, తారక రాంతీర్థ సాగర్ ప్రాజెక్టు నత్తనడక పనుల గురించి సవివరంగా వివరించారు. ఈ ప్రభుత్వ వైఫల్యాలను బలంగా ప్రజలోకి తీసుకెళ్లాలని జనసేన కార్యవర్గ సభ్యులకు దిశా నిర్దేశం చేసారు.

నియోజకవర్గ సమస్యలపై స్పందనలో ఫిర్యాదు

నెల్లిమర్ల నియోజకవర్గంలో పలు సమస్యలపై సోమవారం స్పందన కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకురాలు లోకం మాధవి వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో పారిశుధ్యం చాలా అధ్వానం గా ఉందన్నారు. ఇప్పుడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో అకస్మాత్తుగా మా ఆరోగ్యాలు గుర్తొచ్చాయా అని నిలదీశారు. ఒక్కసారి గ్రామాల్లోకి వచ్చి చూస్తే పారిశుధ్య ఎంత అధ్వాన్నంగా ఉందొ తెలుస్తుందన్నారు. వీధి, వీధి కి కాలువలు కట్టించి, గ్రామాలూ శుభ్రపరచాలి అని తన ఆవేదన వ్యక్తపరిచారు. జనసేన పార్టీ ద్వారా నెల్లిమర్ల నియోజకవర్గ అభివృద్దే తన ధ్యేయం అన్నారు.

మరింత సమర్థవంతంగా జగనన్న ఆరోగ్య సురక్ష

- ఓపి సంఖ్య భారీగా పెంచాలి
- వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం : ప్రభుత్వం అందిస్తున్న వైద్యం పట్ల ప్రజల్లో సంపూర్ణ విశ్వాసం కల్పించాలని, ఓపి సంఖ్యను భారీగా పెంచాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కోరారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను మరింత సమర్థవంతగా నిర్వహించాలని ఆదేశించారు. సురక్ష శిబిరాల నిర్వహణ తరువాత, అవసరమైన వారికి తదుపరి వైద్యం అందేటట్లు అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. క్యాంపులను సమర్థవంతంగా నిర్వహించే బాధ్యత ఇంచార్జులదేనని స్పష్టం చేశారు. దీనికోసం అధికారుల మధ్య సమన్వయం అవసరమని సూచించారు. క్యాంపులకు హాజరయ్యే సిబ్బందికి ముందుగానే క్యాంపు పట్లా, తమ విధుల పట్లా సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. క్యాంపులు, వచ్చిన రోగులు, నిర్వహించిన టెస్టులు, ఇచ్చిన మందుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. సోమవారం కలెక్టరేట్ నుంచి వివిధ మండల అధికారులు, ప్రత్యేకాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ కార్యక్రమాలపై సమీక్షించారు. ప్రతీ ఇంటినీ తప్పనిసరిగా సర్వే చేయాలని, ప్రతీ ఒక్కరి ఆరోగ్య వివరాలను తెలుసుకొని, యాప్ లో నమోదు చెయ్యాలని కలెక్టర్ సూచించారు. క్యాంపుల్లో ఓపి సంఖ్య భారీగా పెరగాల్సిన అవసరం ఉందనీ, దీనికోసం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ఎస్ఓపి ప్రకారం క్యాంపులను నిర్వహించాలని ఆదేశించారు. క్యాంపులకు వచ్చే నిరక్షరాస్యులు, వృద్దులకు సహాయంగా వారి కుటుంబ సభ్యులు ఎవరో ఒకరు వచ్చే విధంగా చూడాలన్నారు. దీనివల్ల తదుపరి నిర్వహించాల్సిన టెస్టులు, పై ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం, మందులు వాడే విధానాన్ని సిబ్బంది వారికి అర్థం అయ్యేలా చెప్పడం సులువు అవుతుందని చెప్పారు. 18 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికీ బిపి, షుగర్, హెచ్బీ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. కంటి పరీక్షలకు ప్రత్యేక గది కేటాయించాలన్నారు. శస్త్ర చికిత్సలకు ఎంపిక చేసినవారికి, వారికి ఆపరేషన్ జరిగే వరకూ పర్యవేక్షించాలని సూచించారు. పంచాయితీరాజ్ శాఖ ఆధ్వర్యంలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్ నెస్ సెంటర్ భవనాల నిర్మాణంపై సమీక్షించారు. నవంబర్ 15 లోగా తుది దశలో ఉన్న భవనాలను పూర్తిచేసి ప్రారంభించాలని ఆదేశించారు. ప్రాధాన్యేతర పనులు, గడప గడపకు మన ప్రభుత్వం, గృహ నిర్మాణం తదితర కార్యక్రమాలపై సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ట్రైనీ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, పలువురు జిల్లా అధికారులు, మండలాలనుంచి తాసిల్దార్లు , ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

పది తలల జగనాసురుడు ప్లకార్డును ప్రదర్శించిన మాజీ ఎమ్మెల్యే కోళ్ల..

27వ రోజు రిలే దీక్షలో కూర్చున్న వేపాడ నాయకులు

ఆసనాలతో ఆకట్టుకున్న మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న

విశాలాంధ్ర-శృంగవరపుకోట: జగనాసుర అవినీతి నేర రాక్షసుడు అనే పది తలల జగనాసురుడు ప్లకార్డును శృంగవరపు కోట మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ కోళ్ల లలితకుమారి రిలే నిరాహారదీక్ష శిబిరంలో ప్రదర్శించారు. ఎస్.కోట లోని పుణ్యగిరి రోడ్డులో అన్న క్యాంటీన్ వద్ద 27వ రోజు రిలే నిరాహారదీక్షలో మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, వేపాడ, ఎస్.కోట మండల నాయకులు 200 మందితో సోమవారం కూర్చున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర సీఎం జగన్మోహన్ రెడ్డి అవినీతి పరుడని, లిక్కర్ మాఫియాతో చేతులు కలిపి ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. రాజకీయ కక్షతోనే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజం నిలకడగా తేలుతుందని, చివరకు ఈ పోరాటంలో చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా కోర్టు కేసులు నుండి బయట పడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా దీక్షా శిబిరం వద్ద మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న రైతు కోసం... బాబుతో నేను సైతం అంటూ హలాసనము, సర్వంగాసనాలను వేసి కార్యకర్తలు, నాయకులను ఉత్తేజ పరిచారు. ఇది 5 కోట్ల ప్రజలు కోసం చంద్రబాబు నాయుడు రాత్రింబవళ్ళు కష్టపడి పనిచేస్తున్నారో అదేవిధంగా రాష్ట్ర ప్రజలందరూ కూడా పౌష్టికాహారమైన ఆహారంతో పాటుగా, నిత్యం మన శరీరంలో ఉన్న అన్ని అంగాలకు బలాన్ని, ఆరోగ్యాన్ని ఇచ్చే ఆసనమే సర్వంగాసనం అని మాజీ ఎంపీపీ వెంకన్న స్పష్టం చేశారు. కాగా రిలే నిరాహారదీక్షలో మాజీ ఎమ్మెల్యే లలితకుమారితో పాటుగా రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షురాలు, వేపాడ మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి, ఎస్.కోట జడ్పీటీసీ అభ్యర్థి భీశెట్టి అరుణ, మాజీ ఎంపీటీసీలు గొర్లె కన్నతల్లి, దేవపల్లి ప్రభ, గనివాడ లక్ష్మి, గన్ను బంగారమ్మ, వార్డు మెంబెర్ గడుపు నాగమణి, పొలిమేర లక్ష్మి, బోనంగి జ్యోతి, మునిరాన ఝాన్సీ, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కొరుపోలు అప్పారావు కూర్చొన్నారు. వీరితో.పాటు ఈ సామూహిక రిలే నిరాహార దీక్షలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు జీఎస్ నాయుడు, టౌన్ అధ్యక్షుడు కొనదం మల్లేశ్వరరావు, శృంగవరపుకోట నియోజకవర్గ పరిధిలో గల మాజీ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

రానున్న రోజుల్లో వైకాపాకు తగిన గుణపాఠం..

టీడీపీ మహిళా నేత గొంప రమాదేవి

శృంగవరపుకోట : రానున్న రోజుల్లో వైకాపా ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని టీడీపీ వేపాడ మండల నాయకులు గొంప రమాదేవి హెచ్చరించారు. ఎస్.కోటలోని ఆకుల డిపో వద్ద టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ ఆదేశాలు మేరకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ 27వ రోజు రిలే నిరాహారదీక్షలో వేపాడ మండల నాయకులు, కార్యకర్తలు 200మంది సోమ వారం కూర్చున్నారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుని ప్రతీ ఒక్కరు ఖండిస్తున్నారన్నారు. వైకాపా ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు ప్రజలు గమనిస్తున్నారని, ఎన్నికల్లో వైకాపాకు బుద్ధి చెప్పటం ఖాయమని స్పష్టం చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబుకి రోజురోజుకీ ప్రజా మద్దతు వెల్లువెత్తుతోందని స్పష్టం చేశారు. వెల్లువలా వస్తున్న జనాభిమాన సునామీలో వచ్చే ఎన్నికల్లో వైకాపా కొట్టుకుపోవడం ఖాయమని వ్యాఖ్యానించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇలాంటి కుతంత్రాలను ఓటు ద్వారా తిప్పికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వైకాపా నాయకులు జైళ్లకు వెళ్లే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు. ఈ రిలే నిరాహారదీక్షలో గొంప వెంకటరావు, విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు రాయవరపు చంద్రశేఖర్, టీడీపీ ఎస్.కోట మండల కార్యదర్శి జుత్తాడ రామసత్యం, గొర్రుపోటు రమణ (మాజీ ఎంపీటీసీ సోంపురం), జనపరెడ్డి ఈశ్వరరావు (విశాఖ పార్లమెంట్ కమిటీ మెంబెర్), గుమ్మడి వాణి భారతి (నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు), సిరికి రమణ (మాజీ సర్పంచ్ ఆతవ), ఆతవ బుల్లమ్మ (మాజీ సర్పంచ్, ఆతవ), దాసరి ముత్యాల నాయుడు (ఆతవ), కొట్టన బాలకృష్ణ (ఆతవ), గొంప వెంకటరావు (అంకాజోస్యుల పాలెం), తాడి కృష్ణ(దబ్బిరాజుపేట), గుమ్మాల నగేష్ (కరకవలస), ముమ్మిన జగ్గునాయుడు (పీకేఆర్ పురం), జనపరెడ్డి అప్పారావు (దబ్బిరాజుపేట), మేడిశెట్టి శ్రీను, నియోజకవర్గ పరిధిలోని మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టుపై శాంతియుత ర్యాలీ

సీతంపేట: పాలకొండ నియోజకవర్గ ఇంచార్జ్ నిమ్మక జయక్రిష్ణ సీతంపేట మండల నాయకులు ఆధ్వర్యంలో కొనసాగుతున్న బాబుతో నేను రిలే నిరాహార దీక్షలు. సోమవారం నారా చంద్రబాబు నాయుడు నీ అక్రమ అరెస్టుకు సంఘీభావంగా సీతంపేట మండల కేంద్రంలో శాంతియుతంగా ర్యాలీ చేసు కుంటూ వెళ్లి అంబేద్కర్ విగ్రహనికి,అల్లూరి సీతారామరాజు విగ్రహానికి, పూలమాలు వేసి నిరసన తెలియజేసిన పాలకొండ నియోజకవర్గ ఇంచార్జ్ నిమ్మక జయక్రిష్ణ,రాష్ట్ర కార్యదర్శి కర్నెన అప్పలనాయుడు,రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి బిడ్డిక చంద్రరావు,మండల పార్టీ అధ్యక్షులు సవర తోట ముఖలింగం,ప్రధాన కార్యదర్శి బిడ్డిక అప్పరావు,వివిధ విభాగాల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జీలు, యూనిట్ ఇన్చార్జులు,సర్పంచులు,ఎంపీటీసీలు,తెలుగుదేశం అభిమానులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ధర్మ పోరాటంలో చంద్రబాబు కు తప్పక గెలుపు

చీపురుపల్లి : ధర్మ పోరాటంలో చంద్రబాబు నాయుడు గెలుస్తాడని చీపురుపల్లి నియోజకవర్గం టిడిపి నేతలు వెన్ని సన్యాసినాయుడు, తాడ్డే సన్యాసి నాయుడు అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసిస్తూ చీపురుపల్లిలో సోమవారం జరిగిన దీక్షలు చేశారు. ఈ దీక్షలలో మెరక ముడిదాం మండలం పలు గ్రామాలకు చెందిన టిడిపి నేతలు తాడ్డె శ్రీధర్, పతివాడ పరశురామ్, కంకిపాటి రామ రాజు, గౌరీనాయుడు,శనపతి సన్యాసి రావు,కూర్మారావు, జగ్గు నాయుడు, ధనుంజయ, జనసేన నాయకులు సంతోష్ తదితరులు దీక్ష చేశారు. ఈ సందర్భంగా వెన్నె సన్యాసి నాయుడు మాట్లాడుతూ అన్యాయంగా అరెస్ట్ చేశారు అని అన్నారు. భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదు అన్నారు. కార్యక్రమంలో కెంగువ ధనుం జయ్, పిన్నింటి సన్యాసినాయుడు, చల్లా శ్రీరాము, గవిడి నాగరాజు,మండల అప్పలనాయుడు,మీసాల నవీన్, శ్రీధర్, కాశీ, అరతి సాహు,నాగుల పల్లి నారాయణ రావు,సబ్బి సోనియా తదితరులు పాల్గొన్నారు.

బాబు అరెస్టుతో మనస్థాపం చెంది మృతిచెందిన కుటుంబానికి బేబీ నాయన పరామర్శ

తెర్లాం: తెర్లాం మండలం పెరుమాలి గ్రామంలో మైనపల్లి పైడియ్య ఇటీవల నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ కు గురయ్యారని తెలుసుకొని మనస్థాపం తో గుండె పోటుతో మరణించారు. వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబాన్ని సోమవారం బేబీ నాయన పరామర్శించి, ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల నాయుకులు నర్సుపల్లి వెంకటేశ్వరరావు, మర్రాపు శంకర్రావు మరియు పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన

గజపతినగరం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్ర మ అరెస్టుకు నిరసనగా సోమవారం గజపతి నగరంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద డాక్టర్ కే ఏ నాయుడు ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు అర్ధనగ్న ప్రదర్శనతో పాటు నిరసన తెలిపారు గంట్యాడ మండలం తామరపల్లి జంక్షన్ నుండి గజపతినగరంకు బైక్ ర్యాలీ నిర్వహించి అర్ధ నగ్న ప్రదర్శన చేపట్టారు చంద్రబాబు బయటికి వచ్చేవరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కొండపల్లి భాస్కర్ నాయుడు అల్లు విజయకుమార్ అర్ చిన్న రాము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సవరవిల్లిలో 'బాబుతో నేను'

భోగాపురం: చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ మండలంలో సవరవిల్లి గ్రామం లో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ సోమవారం 'బాబు తో నేను' కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి చైతన్య కరపత్రాలు పంపిణీ చేసారు. వైసిపి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ ,ప్రస్తుతం రాష్ట్రం అంధకారంలో ఉందని, రాష్ట్రానికి వెలుగులు రావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమం లో బూత్ ఇంఛార్జిలు పూర్ల అచ్చిబాబు, బర్ల గురుమూర్తి, మౌళి వర్మ తదితరులు పాల్గొన్నారు.

899 సూచికలపై మండల అధికారులతో ఎంపీడీఓ పమీక్ష

విశాలాంధ్ర-తెర్లాం: మండల పరిషత్ కార్యాల యం లో పంచాయతీల అభివృద్ధి సూచికలు (పంచాయతీ డెవలప్మెంట్ ఇండెక్స్)లపై మండల అధికారులతో ఎంపీడీఓ ఎస్.రామ కృష్ణ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయితీల మొత్తం సమగ్ర అభివృద్ధి పనితీరు మరియు పురోగతిని అంచనా వేయడానికి, పంచాయతీలను అభివృద్ధి చేయడానికి ఉద్దేశించబడినదని తెలపడం జరిగింది. దానిలో భాగంగా 899 సూచికలకు సంబందించి అన్ని శాఖల మండల అధికారులతో చర్చించడం జరిగింది. ప్రధానముగా పంచాయతీ పరిధిలోని స్థానిక సంఘాల ఉనికి మరియు అభివృద్ధి స్థితి,రోడ్లు, విద్యుత్ నీటి సరఫరా, పారిశుద్ధ్య సౌకర్యాలు మొదలైన ప్రాథమిక మౌలిక సదుపాయాలు, ఆరోగ్యం,విద్య, ఆరోగ్య సంరక్షణ సేవలు, విద్యా సంస్థలు, అక్షరాస్యత రేట్లు మరియు పాఠశాలల్లో నమోదుకు ప్రాముఖ్యం,ఆదాయ స్థాయిలు, ఉపాధి అవకాశాలు, వ్యవసాయ ఉత్పాదకత మరియు ఆర్థిక కార్యకలాపాలు, శక్తివంతమైన రేట్లు, సమానత్వం, జీవన నాణ్యత, స్థానిక పాలన సమర్థత, పారదర్శకత, ప్రజా సేవల పంపిణీ, పర్యావరణ సమతుల్యత, పరిరక్షణ చర్యలు అంశములపై చర్చించడం జరిగింది.

రాష్ట్రంలో పాలన గాడి తప్పింది...

నెల్లిమర్ల జనసేన పార్టీ నాయకురాలు లోకం మాధవి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని నెల్లిమర్ల జనసేన పార్టీ నాయ కురాలు లోకం మాధవి అన్నారు. సోమవారం ఆమె మాట్లా డుతూ రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి నోచుకోలేదని, ఫ్లెక్సీ లకి, ప్రకటనలకే పరిమిత మయ్యారని అన్నారు. గ్రామాల్లో అనేక సమస్యలు పేరుకుపోయి ఉంటే వాటిని జిల్లా అధికారులను దృష్టికి తీసుకువచ్చిన ఫలితం లేదన్నారు..గ్రామాల్లో పారిశుధ్య లోపంతో ప్రజల ఆరోగ్యం దిగజారుతుంటే వాటిని పరిష్కరించకపోగా జగనన్న ఆరోగ్య సురక్ష ఎందుకు అని ప్రశ్నించారు. ఆరోగ్య ఏపీ లక్ష్యంగా ప్రకటనలు చేస్తున్న జగన్మోహన్ గ్రామాల్లో త్రాగునీరు, పారిశుద్ధి సమస్యను పరిష్కరిస్తే సరిపోతుంది అన్నారు. ఇటువంటివి పరిష్కారం చేయకుండా జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుం దని అందు వల్ల రానున్న ఎన్నికల్లో ప్రజలే జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి ఇంటికి పంపిస్తారని నెల్లిమర్ల నియోజకవర్గం జన సేన పార్టీ ఇన్చార్జ్ లోకం మాధవి తెలిపారు.

విద్యుత్ షాక్ కు గురై వ్యక్తి మృతి

విశాలాంధ్ర-గరుగుబిల్లి: విద్యుత్ షాక్ కుగురై ఒకరుమృతి చెందినసంఘటన సోమవారంచోటుచేసుకుంది. స్థానిక ఎస్సై ఎం.రాజేష్ అందించిన వివరాలప్రకారం మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో ద్వారపురెడ్డి రామ్మోహనరావుకు చెందిన పామాయిల్ తోటలో పనిచేస్తున్నసిహెచ్. అప్పారావు(30) విద్యుత్తు మోటార్ సుఆన్ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కుగురవడంతో అక్కడికక్కడేమృతి చెందాడన్నారు.మృతుడు బాలగుడబగ్రామానికి చెందిన వ్యక్తిఅనితెలిపారు.మృతుని అన్నయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకుకేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నామన్నారు.

జిల్లా ఎస్పీకార్యాలయంలో స్పందన కార్యక్రమంలో ఎస్పీ విక్రాంత్ పాటిల్

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆద్వర్యంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖిగా మాట్లాడి వారిసమస్యలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబకలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు, భూఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్ లైన్ మోసం, అనధికార చీటీలు, ప్రేమపేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదు దారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. వారిసమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయం గా ఫోన్లోమా ట్లాడి సత్వర న్యాయం చట్టపరిధిలో జరిగేలా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. తీసు కున్న చర్యలకు సం బంధించిన నివేదికను అందజేయాలని కోరా రు. తొమ్మిది మంది వినతిపత్రాలను సమర్పిం చారన్నారు. ఈస్పందన కార్యక్రవ ంలో ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ డాక్టరు ఒ.దిలీప్ కిరణ్, ఎస్బి సిఐ సిఎచ్. లక్ష్మణ రావు,డి.సి.ఆర్.బి సిఐ ఎస్వీ ప్రభాకర రావు,ఎస్ఐ పాపారావు సిబ్బంది పాల్గొన్నారు.

బస్సు నుంచి జారిపడి యువకుడు మృతి

విశాల్వాం-మెంటాడ : సోమవారం మండలంలో లోతుగెడ్డ గ్రామానికి చెందిన బోను శివ(30) బస్సు నుంచి జారిపడి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే గ్రామస్థులు,ఆంధ్ర పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి.మధ్యాహ్నం వరకు శివ స్నేహితులతో సరదాగా గడిపాడు. తన స్నేహితుడు బమ్మిడి సోములును బస్సుఎక్కించి సాగనంపుతామని తాను ఎక్కాడు.బస్సు రన్నింగ్ లో తాను దిగుతుండగా జారిపడి అక్కడిక్కడే మృత్యవాత పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, స్నేహితులు , గ్రామస్థులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. కుటుంబ నేపథ్యం:-తల్లిదండ్రులు కృష్ణ, కృష్ణమ్మ కు ఇద్దరు కుమారులు, పెద్దకుమారుడు రామునాయుడుకు వివాహం జరిగి వేరే కాపురం ఉంటున్నారు . చిన్న కుమారుడు శివ జెసిపి ఆపరేటర్ గా పనిచేస్తూ వచ్చిన జీతంతో వృద్ధులైన తల్లి తండ్రుల ను పోషణ చేస్తుండేవాడు.మృత్యువు రూపంలో శివ దూరంకావడంతోదిక్కుతోచని స్థితిలో ఉన్న పరిస్థితి. కేసు నమోదు:-శివ మృతి పట్ల తండ్రి కృష్ణ ఇచ్చిన ఫిర్యాదుమేరకు ఆంధ్ర ఎస్ ఐ సిద్ధార్థ్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేసి కేసునమోదు చేశారు.అనంతరం మృతదేహాన్ని గజపతినగరం కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు.

పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు, రూ.20వేల జరిమానా

విశాలాంధ్ర-విజయనగరం : విజయనగరం 1వ పట్టణ పోలీసు స్టేషనులో 2022 జూన్ లో నమోదైన పోక్సో కేసులో నిందితుడైన శ్రీకాకుళం జిల్లా, పాతపట్నం మండలం పెద్దసీది గ్రామానికి చెందిన ధర్మాన ప్రసాద్ అలియాస్ రుషికుమార్ (వయస్సు 20సం.లు)కు 20సం.లు జైలు, రూ. 20వేలు జరిమానా విధిస్తూ ప్రత్యేక పోక్సో న్యాయస్థానం శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించిందని జిల్లా ఎస్పీ ఎం. దీపిక తెలిపారు. నిందితుడు ధర్మాన ప్రసాద్ అలియాస్ రుషికుమార్ (20 సం?లు) మైనరు బాలికపై లైంగిక నేరానికి పాల్పడడంతో విజయనగరం 1వ పట్టణ పోలీసు స్టేషనులో పోక్సో చట్టం యొక్క ప్రకారం కేసును దిశ మహిళా పిఎస్ ఎస్ఐ కే.టి.ఆర్.లక్ష్మి కేసు నమోదు చేసారు. అనంతరం, అప్పటి విజయనగరం మహిళా దిశా డిఎస్పీ టి.త్రినాథ్ దర్యాప్తు పూర్తి చేసి, నిందితుడిని అరెస్టు చేసి, న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేందుకుగాను ప్రాధాన్యత కేసుల జాబితాలో చేర్చి, ప్రాసిక్యూషను త్వరితిగతిన పూర్తి చేసామన్నారు. నిందితుడు ధర్మాన ప్రసాద్ అలియాస్ రుషి కుమార్పై నేరం రుజువుకావడంతో స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు జడ్జి కె.నాగమణి నిందితుడికి 20సం.లు జైలు శిక్ష, రూ. 20వేలు జరిమాన విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ ఎం.దీపిక తెలిపారు. ఈ కేసులో పోలీసువారి తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటరు మావూరి శంకరరావు వాదనలు వినిపించగా, 1వ పట్టణ కోర్టు కానిస్టేబులు త్రినాధరావు, దిశ హెచ్సి దివ్యజ్యోతి సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపర్చారన్నారు. పోక్సో కేసులో త్వరితగతిన నిందితుడికి శిక్ష పడే విధంగా వ్యవహరించిన దర్యాప్తు అధికారులు, ప్రాసిక్యూషన్ అధికారులను జిల్లా ఎస్పీ ఎం. దీపిక అభినందించారు.

నేడు రాష్ట్ర ఆహార భద్రతా కమిటీ సభ్యుల పర్యటన

విశాలాంధ్ర-బెలగాం: రాష్ట్ర ఆహార భద్రత కమిటీ సభ్యులు బి. కాంతారావు జిల్లాలో మంగళవారం పర్యటిస్తారని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 10వ తేదీ ఉదయం 9 గంటలకు పార్వతీపురం చేరుకుంటారని, కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వాహించిన అనంతరం వివిధ కార్యక్రమాలలో ఆయన పాల్గొంటారన్నారు.

పూర్తి స్థాయిలో వినతులు పరిష్కరించండి : కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర - పార్వతీపురం : జగనన్నకి చెబుదాం కార్యక్రమానికి ప్రజలనుండి వచ్చిన వినతులను సత్వరమే పూర్తి స్థాయిలో పరిష్కరించి అర్జిదారుల సంతృప్త స్థాయి పెంచాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన వినతులను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని శాఖల వారిగా సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలోజాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి సి. విష్ణుచరణ్, జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావులతో కలసి ప్రజలు నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి ప్రజల నుంచి వచ్చిన వినతులను క్షేత్రస్థాయిలో చిత్తశుద్దితో సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులు అందించేందుకు జిల్లా కేంద్రానికి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. క్యాన్సర్ బాధితుడైన తనకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న పింఛన్, చికిత్స నిమిత్తం ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం ఇప్పించాలని సీతంపేట మండలంలోని కొడిశా గ్రామానికి చెందిన ఎన్. కృష్ణ అర్జీ ఇచ్చారు. పార్వతీపురం టౌన్ ఒకటవ వార్డు జగన్నాథపురంలో రీసర్వే చేసి ఇచ్చిన పాసు బుక్ లో 1.80 ఎకరా బదులుగా 1.77 పడిందని, సదరు అధికారులచే సరిచేసి కొత్త పాసు బుక్ ఇవ్వమని రాగోలు సింహాచలం అర్జీ ఇచ్చారు. సీతానగరం మండలం చినభోగిలి వానపల్లి తిరుపతిరావు గత కొంత కాలంగా ఇల్లు లేనందున ఇంటి స్థలం మంజూరు చేయమని అర్జీ కోరడమైనది. కొమరాడ మండలం విక్రాంపురం గ్రామానికి చెందిన కిలారి శారద భర్త ట్రైన్ ఆక్సిడెంట్ లో చనిపోయారు. తన భర్త కోల్పోయిన కారణంగా వితంతు పింఛన్ కు అప్లై చేయగా స్ప్లిట్ ఆప్షన్ ఇవ్వమని అర్జీ ఇచ్చారు. మక్కువ మండలం కొండరాజేరు గ్రామం ఔత్సాహిక పారిశ్రామిక సదస్సు తరపున ఆవులు కొనుగోలు నిమిత్తం రెండు లక్షలు లోన్ ఇప్పించుట గురించి గొల్లపల్లి రవి కుమార్ అర్జీ కోరడమైనది. జిఎం వలస మండలం అంకవరం గ్రామం కోనేరు చెరువు ను కొంతమంది గ్రామస్తులు అధికారులు సహాయంతో ఆక్రమించినందున కోనేరు చెరువును సంరక్షించవలసిందిగా ఆ గ్రామ వాస్తవ్యులు సొంటేన శ్రీరాములునాయుడు అర్జీ ఇచ్చారు. పార్వతీపురం జిల్లాలో పార్వతీపురం, కురుపాం, పాలకొండ, సబ్ డివిజన్లో ఉన్నటువంటి సుమారు 500 మంది ట్రాన్స్ జెండర్లు గిరిజన గ్రామాలలో ఉన్నారు. వారు కనీస మౌలిక సదుపాయాలు నిమిత్తం, ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించాలని ఒక ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ భవన నిర్మాణం నిర్మించాలని ఎ. గీతరాణి ఒక అర్జీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథరావు, డిఆర్ డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్రరావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు, జిల్లా సహకార అధికారి సన్యాసి నాయుడు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ఎంఎన్ రాణి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎండి నాయక్, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కాపు భవన్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లా కేంద్రంలో కాపు భవన్ నిర్మాణం కోసం మూడు ఎకరాల స్థలం కేటాయించాలని జిల్లా తెలగా సంక్షేమ సంఘం అధ్యక్షుడు చనమల్ల ప్రసాదరావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జిల్లా స్పందనలో ఆయన అధికారులకు వినతి పత్రం సమర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత తెలుగుదేశం హయాంలో జిల్లా కేంద్రంలో 2 ఎకరాల స్థలం కేటాయించారని గుర్తు చేశారు. తదనంతర పరిణామాలతో ఆ ది రద్దు చేయ బడిందని తెలిపారు. అనంతరం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లగా గతంలో ఇచ్చిన స్థలం ఖాళీగా ఉందా లేదా అని విచారణ చేయ మన్నారని తెలిపారు. కణపాక అయ్యన్నపేట గ్రామంలో 13 ఎకరాల ప్రభుత్వస్థలాన్ని గుర్తించా మన్నారు. అయితే ఈ ప్రాంతంలో మూడు ఎకరాలు కాపు భవన్ కు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా విజయనగరం జిల్లా కేంద్రంలో రాష్ట్ర స్థాయి తెలగా సంఘం సమావేశం కూడా నిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తాడి నానాజి, విజయ్ కుమార్, మహేష్, భాస్కర రావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యంగా ఉండటమే ప్రభుత్వ ఉద్దేశం

విశాలాంధ్ర - రామభద్రపురం : ప్రజల ఆరోగ్యంగా ఉండటమే ప్రభుత్వ ఉద్దేశం అని తారాపురం ఎంపీటీసీ సభ్యులు బెవర సునీత అన్నారు. సోమవారము తారాపురం గ్రామంలో జగనన్న ఆరోగ్య కిట్లను రోగులకు ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రజల వద్దకే వైకాపా ప్రభుత్వ వైద్య సేవలు అందించడం చాలా గొప్ప విషయం అని కొనియాడారు. వైద్య శిబిరాలు పెట్టడం వలన రోగులు దూరప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగానే చూపించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. గ్రామంలో 400 మంది వరకు ఉచితముగా వైద్య పరీక్షలు డాక్టర్లు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దిలీప్ కుమార్, శిరీష, వైద్య ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అల్లువాడలో బాబుతో మేము ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - కురుపాం : జియ్యమ్మ వలస మండలంలోని అల్లువాడ గ్రామ పంచాయితీలో చంద్ర బాబు అక్రమ అరెస్టు పై బాబు తో మేము లో భాగంగా ఇంటింటికీ వెళ్లి సోమవారం చైతన్య పరిచారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పల్ల రాంబాబు ,తెలుగుదేశంపార్టీ అరుకు పార్లమెంట్ అధికార ప్రతినిధి డోంకాడ రామక్రిష్ణ, ఎంపీపీ బొంగు సురేష్, సర్పంచ్ బొంగు పరిశీనాయుడు, అరుకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి కోట సుమన్, కురుపాం నియోజకవర్గ యూత్ అధ్యక్షులు వావులపల్లి దివాకర్, యూత్ నాయకులు బొత్స జగదీష్, ఐటీడీపీ మండల కో ఆర్డినేటర్ మరాడాన రామారావు, కురుపాం నియోజకవర్గ అధ్యక్షులు శివ్వల శంకర్ రావు, మాజీ ఎంపీటీసీ లచ్చిరెడ్డి సుదర్శన్ రావు, సీనియర్ నాయకులు యలకల రాంబాబు, మాజీ సర్పంచ్ శివ్వాల తవిటినాయుడు, బూత్ కన్వీనర్ మంత్ర బుడ్డి తాతబాబు, ఎర్ర సత్యంనారయన, మరియు అల్లువాడా గ్రామ తెలుగుదేశం పార్టీ నాయ కులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సమన్వయ స్ఫూర్తితో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

విశాలాంధ్ర - పార్వతీపురం : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన అభివృద్ధి పనులను సమన్వయ స్ఫూర్తితో పూర్తి చేసి ప్రగతి సాధించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సాలూరు నియోజక వర్గంలోని గడపగడపకు మన ప్రభుత్వం కింద ప్రాధాన్యతా క్రమంలో మంజూరైన పనుల ప్రగతిపై సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సాలూరు మున్సిపాలిటీ, మక్కువ, పాచిపెంట మండలాల గ్రామ సచివాలయం పరిధిలోని మంజూరైన పనులు వివిధ దశలలో ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులు పూర్తయినప్పటికీ బిల్లులు అప్ లోడ్ చేయకపోవడానికి గల కారణాలను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు. బిల్లులు అప్లోడ్ చేయని కారణంగా బిల్లులు చెల్లింపులో జాప్యం జరుగుతుందన్నారు. జిజిఎంపి పనులు బిల్లుల చెల్లింపులకు నిధులు పుష్కలంగా ఉన్నాయన్నారు. జిల్లాలో మరో రూ.11 కోట్ల వరకు అభివృద్ధి పనులకు కేటాయించేందుకు నిధులు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం మంజూరైన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఇంజనీరింగ్ సహాయకులు, ఇంజనీరింగ్ అధికారులు పూర్తి బాధ్యత వహించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ఎవరినీ ఉపేక్షించేదిలేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వచ్చే పది రోజుల్లో పెండింగ్‌లో ఉన్న పనులను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి. విష్ణు చరణ్, డ్వామా పిడి కె. రామచంద్రరావు, జిల్లా అర్ డబ్ల్యూ ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు, సాలూరు మున్సిపల్ కమీషనర్ టి. జయరామ్, సాలూరు, మక్కువ మండల ఇంజనీరింగ్ అధికారులు రజిత్, వరలక్ష్మి, డిఈలు శ్రీరామమూర్తి, డి. చిన్నంనాయుడు, ఎఈ ఎల్. సూరినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సురక్షలో ప్రత్యేక ఆకర్షణగా పౌష్టికాహార స్టాల్స్
ప్రదర్శనలో 20రకాల వంటకాలు
ప్రశంసల జల్లు కురిపించిన అధికారులు

విశాలాంధ్ర - వేపాడ : ప్రజారోగ్యం కోసం ప్రభుత్వం రూపొందించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరాలలో ఏర్పాటు చేస్తున్న ఐసీడిఎస్ అధికారుల సూచనల మేరకు ఆయా గ్రామాల్లోని అంగన్వాడీ కార్యకర్తలు వ్యయ ప్రయాసలకు ఓర్చి ఏర్పాటు చేస్తున్న పౌష్టికాహార స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. సుమారు 20 రకాల వంటకాలను ఎంతో రుచికరంగా బలవర్ధకంగా తయారు చేసి ప్రదర్శనలో పెట్టగా వైద్యశిభిరానికి విచ్చేసిన అధికారులు అనధికారులు, వైద్యం కోసం వచ్చేవారు, ప్రజా ప్రతినిధులు వాటిని రుచి చూడడం అంగన్వాడీ కార్యకర్తలను ప్రశాంశించడం జరుగుతోంది. సోమవారం మండలంలోని బానాది గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిభిరంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను ఎంపీడీఓ పట్నాయక్, గ్రామసర్పంచ్ కర్రి యశోద,పలువురు గ్రామ పెద్దలు పరిశీలించి రుచికరంగా చేసిన వంటలను అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలను ప్రసంశించారు. ఈ కార్యక్రమం లో గ్రామంలోని అంగన్వాడీ కార్యకర్తలతో పాటు బల్లంకి అంగన్వాడీలు సూపెర్వైజర్ భాగ్యవతి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల సిబ్బందిని విధులలో కొనసాగించాలి

విశాలాంధ్ర - బెలగాం : గిరిజన బాలికల గురుకులాలో సెక్యూరిటీ గార్డు ఉద్యోగ నియామకాలు చేపట్టారని ఇప్పుడు తొలగిస్తున్నారని గురుకుల అధికారులు చెప్పారని సోమవారం పార్వతీపురం కలెక్టరేట్ కార్యాలయంలో సెక్యూరిటీ గార్డు ఉద్యోగులు, సంఘాల నాయకులు సిబ్బందిని యధావిధిగా కొనసాగించాలని కలెక్టర్ కు గురుకుల సెక్యూరిటీ గార్డులను విధుల్లో కొనసా గించాలని పలు సంఘాల నాయకులు పల్ల సురేష్, మంచాల ఈశ్వరరావు, జలుమూరు మణికుమార్, కొండగొర్రి కృష్ణారావు, మజ్జి నారాయణరావు, చెల్లూరు సీతారాం, జట్ల బంగారురాజు సిబ్బంది డి. సురేఖ, ఎన్. కళావతి, టి. సుకన్య తదితరులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గిరిజన సంక్షేమ విద్యా సంస్థలో భద్రత, సురక్షితమైన జీవన వాతావరణ కల్పించడానికి ఆశ్రమ పాఠశాలలో ఇతరులకు ప్రవేశాన్ని నిషేధిస్తూ గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

విశాలాంధ్ర - గజపతినగరం : సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని గజపతినగరం ఎంపీడీవో కొవ్వాడ కిషోర్ కుమార్ ఆదేశించారు సోమవారం గజపతినగరం మండల పరిషత్ కార్యాలయం లో జగనన్నకు చెబుదాం కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా వస్తున్న పలు సమస్యలను త్వరగా పరిష్కరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి జనార్దన్ రావు మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

మా నమ్మకం నువ్వే జగన్ గోడ పత్రికతో సందడి చేసిన వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర - గజపతినగరం : విజయవాడలో వైసిపి విస్తృతస్థాయి సమావేశంలో సోమవారం గజపతి నగరానికి చెందిన నాయకులు మా నమ్మకం నువ్వే జగన్ గోడ పత్రికతో సందడి చేశారు 175 కు 175 స్థానాలు సాధించడానికి సీఎం జగన్ శ్రేణులను ఉత్తేజపరిచారు జడ్పీటీసి గార తౌడు మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు సోషల్ మీడియా కన్వీనర్ ఎం తాతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ళు స్థలాలు, సాగు ఇవ్వాలని గిరిజనం చలో ఆర్డీవో ఆఫీసు

విశాలాంధ్ర - కురుపాం : గిరిశిఖరాలో నివసిస్తున్న ఆదివాసీ లకు ఇళ్ళు స్థలాలు, సాగుభూమి మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎం.ఎల్ ఆద్వర్యంలో లోవముతాలోని గిరిశిఖం గ్రామాల్లో ప్రజలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొండలపై గ్రామాల్లో ఆదివాసీలకు సాగు భూమి లేక పోడు వ్యవసాయంలో జీవనం సాగిస్తున్నారనీ, రహదారి సౌకర్యాలు లేక వారు పడుతున్నా కష్టాలు ప్రజాప్రతినిధులు కు ఐటిడిఎ అదికారులకూ పట్టడం లేదని అన్నారు. ఇళ్ళు స్థలాలు, ఇళ్ళు ప్రభుత్వం మంజూరు చేయకపోవడం ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇళ్ళు లేని వారికి ఇళ్ళు, సాగుభూమి లేని వారికి భూమి మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ లోవముతానుంచి పాలకొండ ఆర్డీవో కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపడుతున్నామని తెలిపారు.

ట్రాన్సిజెండర్ల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతిపత్రం

విశాలాంధ్ర - కురుపాం : మన్యంలో ట్రాన్సిజెండర్ల సమస్యలు పరిష్క రించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ కు సంఘనాయకులు గీతారాణి ఆద్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా గీతామాట్లాడుతూ చదువు కున్న ట్రాన్సిజెండర్ల కు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ,జెండర్ ధృవీకరణ పత్రాలను మంజూరు చేయాలని , ఇళ్ళు స్థలాలు మంజూరు చేయాలని , ప్రత్యేక ట్రాన్సిజెండర్ల సామాజిక భవనాన్ని ఐటిడిఎ ఆద్వర్యంలో నిర్మించాలని,హెూంగార్డు లుగా అవకాశం కల్పించాలని, అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశామని తెలిపారు. అనంతరం కలెక్టర్ నిషాంత్ కుమార్ నూతనంగా మంజూరైన ట్రాన్సిజెండర్ల సర్టిఫికేట్లు ,కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు.

పంచాయతీల అభివృద్ధిపై సూచికలు ఏర్పాటు

విశాలాంధ్ర - విజయనగరం : గ్రామ పంచాయతీల్లో జరుగు తున్న అభివృద్ధిని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వం 23 రకాల సూచికలు ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్ నాగలక్ష్మి వెల్లడించారు. ప్రజా వినతుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా పంచాయతీల్లో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా సాధించిన ప్రగతిని ఇందులో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. పశుసంవర్ధకశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ, పౌరసరఫరాల శాఖ, పోలీస్, గ్రామీణ అభివృద్ధి శాఖ, రెవెన్యూ, విద్య శాఖ, స్వయం సహాయక సంఘాలు, వైద్య ఆరోగ్య శాఖ శాఖలకు సంబంధించిన సమాచారాన్ని ఆన్ లైన్‌లో పొందుపరచాలని సూచించారు. ముఖ్య ప్రణాళిక అధికారి పి.బాలాజీ అభివృద్ధి సూచికలను గురించి వివరించారు

ఓటరు జాబితా పెండింగ్ పనులు పూర్తి చేయాలి

విశాలాంధ్ర - పార్వతీపురం/పార్వతీపురం టౌన్ : ఓటరు జాబితా పెండింగ్ పనులు పూర్తి చేయాలని పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ అన్నారు. సాలూరు నియోజకవర్గ ఓటరు జాబితా సవరణ అంశంపై గిరిమిత్ర సమావేశ మందిరంలో సోమవారం సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోజెక్టు అధికారి మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ అంశాలు పెండింగ్ లో ఉండరాదని స్పష్టం చేశారు. బూత్ స్థాయి అధికారి నుండి ప్రతి స్థాయిలో అన్ని అంశాలు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చేయాల్సిందేనని స్పష్టం చేశారు. పది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న గృహాలు, ఓటర్లు లేని గృహాలు, వంద కంటే ఎక్కువ వయస్సు కలిగిన ఓటర్లు ఉన్న గృహాలు విధిగా పక్కాగా పరిశీలించాలని ఆదేశించారు. అందుతున్న ఫారాలు 7, 8, 9 పైనా శ్రద్ధ వహించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో సహాయ ఓటరు నమోదు అధికార్లు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న పథకాలపై ప్రజలు సంతృప్తి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని భారతీయ జనతా పార్టీ ఎస్.కోట నాయకులు, రాష్ట్ర ఓబిసి మోర్చా మాజీ కార్యదర్శి డి.సూర్యారావు అన్నారు. బీజేపీ మండల అధ్యక్షులు దాశెట్టి దాశరధి, ఎస్.కోట మండలం కొత్తూరు గ్రామంలోని యాతపేటలో ఆదివారం రాత్రి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందిస్తున్న పథకాలు అందుతున్నది లేనిది ప్రజలతో చర్చించారు. అలాగే ఆయుష్మాన్ భారత్ విశ్వకర్మ యోజన ఈ శ్రమ్ ఉజ్వల యోజన పథకం గూర్చి ప్రజలకు వివరించారు. అలాగే 57వ బూత్ పరిధిలో ఉన్న ప్రజలతో బూత్ కమిటీని వేశామని బీజేపీ నాయకులు డి.సూర్యారావు స్పష్టం చేశారు. ఇదిలా వుండగా కొత్తూరు గ్రామంలోని 57వ బూత్ అధ్యక్షులుగా కండి పల్లి దేముళ్ళు, కార్యదర్శిగా దమ్ముకోటి యువ, ప్రముక్ గా కండిపిల్లి అప్పలకృష్ణ, మహిళా ప్రముఖగా కక్కల మహాలక్ష్మి, సూది కొండ సంతోష్, కక్కల కుమారి, కుప్ప స్వామి, సిమ్మ కృష్ణవేణి, కుప్ప బంగారయ్యలను నియమించారు.

సీనియర్ సిటిజన్ల రక్షణకు అండగా ఉందాం

విశాలాంధ్ర - పార్వతీపురం/బెలగాం : సీనియర్ సిటిజన్ల రక్షణకు అండగా ఉందామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమంపై జిల్లా స్థాయి కమిటీ మొదటి సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్లను గౌరవించాలి, వారికి రక్షణగా నిలవాలి, వారికి అవసరమగు సదుపాయాలు కల్పించాలన్నారు. సీనియర్ సిటిజన్ల జీవితం సాఫీగా సాగాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి నెల వారి జీవనానికి ఎటువంటి ఆటంకాలు ఉండరాదని వారి నిర్వహణకు అవసరమైన అన్ని వనరులు సమకూరాలని ఆయన స్పష్టం చేశారు. సీనియర్ సిటిజన్ల హక్కులు పరిరక్షించాలని చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథ రావు, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్రరావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు, సీనియర్ సిటిజన్లు గణపతి రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాన్యశ్రీ కాన్షీరామ్ 17వ వర్ధంతి

విశాలాంధ్ర - భోగాపురం : బహుజన సమాజ్ పార్టీ జాతీయ వ్యవస్థాపకులు అధ్యక్షులు కాన్సీరామ్ 17వ వర్ధంతి సభను మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ నెల్లిమర్ల నియోజకవర్గం అధ్యక్షులు ఎరుకొండ వెంకటరావు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ముందుగా కార్యక్రమంలో కాన్సిరాం చిత్రపటానికి పూలమాలను వేసి జోహార్లు అర్పించారు. భారతదేశంలో అధిక శాతం ఉన్నటువంటి బహుజనులు ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ కులాలకి రాజ్యాధికారం రావాలని బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంతో మాణిశ్రీ కాన్సీరామ్ అహర్నిశలు శ్రమించి తన జీవితాన్ని అంకితం చేసి బహుజన సమాజ్ పార్టీనిస్థాపించారని వక్తలు కొనియాడారు. రానున్న కాలంలో బహుజనులు అంత ఏకతాటిపై నడిచిన నాడే ఆయన ఆశయాలకు నిజమైన నివాళి అని న్యాయవాది పచ్చిపాల గురునాథ్ రావు అన్నారు. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని అధ్యక్షులు ఎరుకొండ వెంకట్రావు అన్నారు. ఈ కార్యక్రమానికి బోనెల అప్పల కొండ, దేబారికి కృష్ణ,ఊడికల గురువులు భోగాపురం మండల కన్వీనర్ చందాల చిన్నారావు, నెల్లిమర్ల మండల కన్వీనర్ మామిడి గోవింద, పూసపాటిరేగ మండల కన్వీనర్ మైలపిల్లి సూరప్పుడు పాల్గొన్నారు.

బానాదిలో సక్సెస్ ఫుల్‌గా సురక్ష వైద్య శిబిరం

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని బానాది గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరం సక్సెస్ ఫుల్ గా జరిగింది. గ్రామ సర్పంచ్ సారథ్యంలో ఎంపీడీఓ పట్నాయక్ పర్య వేక్షణలో ఐదుగురు వైద్యుల వైద్యసహకారంతో సుమారు 300మందికి పైగా రోగులకు వైద్య చికిత్సలు అందించారు. గ్రామంలో సుమారు 730మందికి ఇంటింటికి వెళ్లి షుగర్ బీపి వంటి పరీక్షలు చేయగా ప్రజలు చైతన్య వంతులై అధికసంఖ్యలో వైద్యశిభిరంలో పాల్గొన్నారు. శిభిరంలో పాల్గొన్న వైద్యనిపుణులు చక్కటి వైద్యసహకారం అందించి మందులను ఉచితంగా అందజేశారు. కార్పొరేట్ స్థాయి వైద్యం ఇంటివద్దనే అందించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు. ముందుగా ఎంపీడీఓ పట్నాయక్, గ్రామసర్పంచ్ కర్రి యశోద, వైద్యబృందం తో పాటు గ్రామ పెద్దలు వైద్యశిభిరానికి హాజరైన వారికి అవగాహన కల్పించి ప్రభుత్వం ప్రజారోగ్యం కోసం చేస్తున్న కృషి ప్రజలకు వివరించారు. ఈ సురక్ష వైద్యశిభిరంలో పంచాయతీ కార్యదర్శి ప్రభుదాస్, సచివాలయం సిబ్బంది, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు,వేపాడ పీహెచ్ సి సిబ్బంది,గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో నిర్వహిస్తున్న ధర్మప్రచార వారోత్సవాలు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : సనాతన హిందూ ధర్మ పరిరక్షణ సమితి హిందూ ధర్మాన్ని మరింతగా వ్యాప్తి గావించటం కోసం దేవాదాయశాఖ ఆధ్యాత్మిక చింతనతో నిర్వహిస్తున్న ధర్మ ప్రచార వారోత్సవాలలో భాగంగా ఈనెల 8వ తేదీ నుండి 14వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా సోమవారం పట్టణంలోని గ్రామదేవత దారగంగమ్మ తల్లి ఆలయంలో కె.నిర్మల విజయనగరం వారిచే రుద్రాక్ష మహిమ అను హరికథ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్మ ప్రచార వారోత్సవాలలో భాగంగా కార్యక్రమాలకు హాజరవుతున్న పలువురు భక్తులు మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మ పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పోలమర శెట్టి రామకృష్ణ, ఆలయ ప్రధాన అర్చకులు రాజా, ధర్మకర్తలు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలను దుర్భాషలాడిన జామి తాసిల్దార్ పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : తమ సమస్యను పరిష్కరించాలంటూ గత మూడు నెలలుగా జామి ఎమ్మార్వో హేమంత్ కుమార్‌కు ఫిర్యాదు చేసు కుంటు న్నామని, మా సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహించడమే కాకుండా మహిళలు అని కూడా చూడకుండా చెప్పలేని విధంగా బూతులు తిడుతూ దుర్భాషలాడుతున్నారని, తక్షణమే తాసిల్దార్ హేమంత్ కుమార్ పై జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని జామి మండలం భీమసింగి గ్రామంలో గల స్థానిక రెల్లివీధి కాలనీకి చెందిన పలువురు మహిళలు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ డిస్ట్రిక్ట్ చీఫ్ కొత్తలి గౌరి నాయుడు మాట్లాడుతూ ఎమ్మార్వో హేమంత్ కుమార్ పేద మహిళల పట్ల కనబరిచిన అనుచిత వైఖరిని తప్పుబట్టారు. జామి మండలంలో జాగరం, బీమసింగి తదితర ప్రాంతాల్లో ప్రభుత్వ చెరువులు, ప్రభుత్వ భూములు కబ్జాలకు గురైనప్పటికీ ఎమ్మార్వో నిర్లక్ష్యంగా వ్యవహరించాలని ఆయన గుర్తు చేశారు. బాధ్యతగా వ్యవహరించాల్సిన ప్రభుత్వ ఉద్యోగి ప్రజల పట్ల నిర్లక్ష్య, అనుచిత వైఖరి మండలంలో ప్రజలకు ఆందోళన కలిగిస్తోందని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా తాసిల్దార్ హేమంత్ కుమార్ విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా నడుచుకోవాలని ఆయన హితవు పలికారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్కు, రాష్ట్ర, జాతీయ స్థాయి ఎస్సీ ఎస్టీ కమిషన్, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్కు ఫిర్యాదు చేసేందుకు వెనుకాడబోనని హెచ్చరించారు.

కోనేరు బాగుచేయాలి

విశాలాంధ్ర - విజయనగరం : ఎస్నే కోటలో కోనేరు బాగుచేయకుండానే బాగుచేసినట్లు ఫోటోలు పెట్టి జేసీ ఆదేశాలు పట్టించుకోలేదని వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ కె. దయానంద్, ఎస్. కోట కన్వీనర్ పూసపాటి ప్రతాప్ వర్మలు జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ను కోరారు. ఈమేరకు సోమవారం స్పందనలో జేసీ కి ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ళ చరిత్ర వున్న ఎస్. కోట కోనేరు కాలువల నీరు చేరి కలుషితం అవడమే కాకుండా ఆసుపత్రి వ్యర్థాలతో అధ్వానంగా తయారయ్యిందని దీంతో సమీప హాస్టల్ విద్యార్థులు, స్థానికులు వ్యాధుల బారిన పడే ప్రమాదముందని ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. దీనిపై గత వారం స్పందనలో ఫిర్యాదు చేయగా వారం రోజుల్లో బాగుచేసి ఫోటోలు పెట్టాలని జేసీ ఆదేశించారని, కోనేటిని బాగు బాగుచేసినట్లు పంచాయతీ అధికారులు ఫోటోలు పెట్టిన మేరకు అక్కడకు వెళ్లి చూడగా యధావిధిగానే ఉందని, తెలిపారు. కోనేరు వెంటనే బాగుచేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి బూరాడ శ్రీనివాస్, విజయనగరం నియోజకవర్గం కన్వీనర్ తిప్పాన కోటేశ్వరరావు, కిలాని శ్రీను, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర - బెలగాం : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలపై దృష్టి సారించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సూచించారు. ఈ మేరకు ఆయన పార్వతీపురం మండలం డోకిశీల పిహెచ్సిలో గర్భిణీలకు నిర్వహించిన పిఎంఎస్ఎం కార్యక్రమాన్ని సోమవారం తనిఖీ చేశారు. గర్భిణీలకు నిర్వహిస్తున్న ఆరోగ్య తనిఖీలు, ల్యాబ్ పరీక్షలు పరిశీలించారు. ఎంసిపి కార్డులు, రికార్డులు తనిఖీ చేసి అందులో నమోదు చేసిన ఆరోగ్య వివరాల నివేదికలను పరిశీలించారు. రక్తహీనతగా గుర్తించిన గర్భిణీలకు ఏ విధమైన చర్యలు చేపడుతున్నారని సిబ్బందిని ఆరా తీశారు. అక్కడ గర్భిణీలతో డిఐఒ మాట్లాడుతూ ప్రతి రోజూ ఐరన్, కాల్షియం మాత్రలు వేస్తున్నారా, వైద్య సిబ్బంది గృహ సందర్శన చేసి ఆరోగ్య పర్యవేక్షణ చేస్తున్నారా, అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. కొత్తగా నమోదైన గర్భిణీలకు పూర్తిస్థాయిలో ల్యాబ్ పరీక్షలు జరుగుతున్నాయా తనిఖీ చేశారు. ఇంతవరకు గుర్తించిన హైరిస్క్ గర్భిణీలతో పాటుగా కొత్తగా ఈరోజు తనిఖీలో ఎంత మంది గర్భిణీల్లో హైరిస్క్ ను గుర్తించారని వైద్యాధికారులను అడిగారు. వీరికి అవసరమైన చికిత్స పక్కాగా ఉండాలని, క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు గృహ సందర్శనలు చేసి వారి ఆరోగ్య పరిశీలన చేయాలని ఆదేశించారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఉన్న గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం వార్డులో ఐరన్ సుక్రోజ్ ఇంజెక్షన్లు తీసుకుంటున్న గర్భిణీలను సందర్శించి వారి హీమోగ్లోబిన్ శాతాన్ని రిపోర్టులో పరిశీలించారు. డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడుతూ పిహెచ్సిలో సాధారణ ప్రసవాలు పెంచాలని, పిహెచ్సి పరిధిలో ఉన్న మొత్తం గర్భిణీల్లో హైరిస్క్ లేని గర్భిణీలు, నార్మల్ డెలివరీ అయ్యేందుకు అవకాశం ఉన్న గర్భిణీలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. పిహెచ్సిలోనూ, కాన్పుల గదిలో (లేబర్ రూమ్) ఉన్న సౌకర్యాలపై, గర్భిణీలకు అవగాహన కల్పించాలని అందుకు పిఎంఎస్ఎం మంచి వేదిక అని సూచించారు. సురక్షిత గర్భనిరోధక పద్ధతులు అవలంబించేలా చేసి కాన్పుకు, కాన్పుకు ఎడం ఉండేలా చూడాలన్నారు. అరుదుగా ఉండే బ్లడ్ గ్రూప్ ఉన్న వారికి ముందస్తుగానే కాన్పు జరిగే ఆసుపత్రి సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. బరువు తక్కువగా గుర్తించిన గర్భిణీలకు, సంబంధిత అంగన్వాడీ సిబ్బందితో సమన్వయం చేసుకొని పౌష్టికాహారం పూర్తి స్థాయిలో తీసుకునేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు బి. నిహారిక, జి. శిరీష, సూపర్ వైజర్లు శ్రీనివాసరావు, ఎస్. జయ, జయగౌడ్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.